W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

6-12-2026





## గంజాయి పట్టివేత

ఒరిస్సా నుంచి పాల్వంచకు బైక్‌పై తీసుక వస్తున్న 7.4 కేజీల గంజాయిని సోమవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ పట్టుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను ఎన్‌ఫోర్స్ మెంట్ టీమ్ ఎస్సై శ్రీహరిరావు వెల్లడిం చారు.

# సీఎం రేవంత్‌తో పాయం భేటీ

## పినపాక నియోజకవర్గ అభివృద్ధికి కీలక వినతులు

అసెంబ్లీలోనూ ప్రజాసమస్యలపై పాయం గళం

సాగునీరు, పాలనాసౌలభ్యం, విద్య, ఆరోగ్యరంగాల మెరుగుకు సహకరించాలని విజ్ఞప్తి





హైదరాబాద్, మణుగూరు, మహా

పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలు వివరించారు. పినపాక నియోజకవర్గంలో ఉన్న కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రికి వివరించి వినతిపత్రం సమర్పించారు. పులుసుబొంత ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని, భూపతిరావుపేట, చింతల బయ్యారం, అన్నారం ప్రాంతాల్లో గోదావరి ఆధారిత ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని, కిన్నెరసాని నది, జిల్లేరు వాగు, మల్లన్న వాగు, 7 మేకల వాగులపై సాగునీటి పథకాలకు నిధులు కేటాయించాలని కోరారు.

08



# ఖమ్మంలో బీఆర్ఎస్ ఖతం

- కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు
- తుమ్మల సారథ్యంలో.. పీసీసీ చీఫ్ సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన మెచ్చి
- కాంగ్రెస్‌లో చేరాం: కార్పొరేటర్లు

బీఆర్ఎస్ అధిష్టానానికి మరో భారీ షాక్ తగిలింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఐదుగురు మహిళా కార్పొరేటర్లు రాజీనామా చేశారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు. వీరికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హస్తం కండువాలు కప్పారు. ఖమ్మంలో కాంగ్రెస్ సునామీతో అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులే గెలవగా, ఖమ్మం సిటీలోనూ తుమ్మలకు భారీ ఆధిక్యం లభించింది. ఇపుడు కార్పొరేషన్ ఎన్నికల ముంగిట మిగిలిన కార్పొరేటర్లు కూడా హస్తానికి జై కొడుతున్నారు. 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మ, 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, 32వ డివిజన్ కార్పొరేటర్ దోనవన్ సరస్వతి, 40వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ, 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణిలు కాంగ్రెస్ లో చేరారు.

ఖమ్మర్, మహా

08



04

## హామీ ఇచ్చారు..అమలుపరిచారు

ఎన్నికల సమయంలో గెలిచేందుకు అభ్యర్థులు ప్రజలకు అనేక హామీలు ఇస్తుంటారు. గెలిచాక ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ముఖం చాటేసేవారు కొందరైతే మరికొందరు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తుంటారు



03

## బ్యాంకులు భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో సోమవారం ఎస్పీ రోహిత్ రాజు సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ము ఖ్యంగా ఏటిఎంలలో జరుగుతున్న చోరీలు బ్యాంకులలో జరుగుతున్న దొంగతనాలను ఉద్దేశించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



05

## కబడ్డీ పోటీలను నిర్వహించడం గర్వకారణం

పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో ఈ నెల 7వ తేదీ నుండి ప్రారంభం కానున్న జాతీయ స్థాయి అండర్‌ఉ17 బాలుర కబడ్డీ పోటీలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సోమవారం క్షత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు.

# హామీ ఇచ్చారు.. అమలుపరిచారు

## ఆడబిడ్డ పుడితే రెండు వేలు నజరానా

## పలువురికి ఆదర్శంగా నిలిచిన మహిళా సర్పంచ్ రెడ్డి సుజాత



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఎన్నికల సమయంలో గెలిచేందుకు అభ్యర్థులు ప్రజలకు అనేక హామీలు ఇస్తుంటారు. గెలిచాక ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ముఖం చాటేసేవారు కొందరైతే మరికొందరు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తుంటారు. అలాంటి కోవకు చెందిన వారే మహిళా సర్పంచ్ రెడ్డి సుజాత. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామపంచాయతీ నుండి సిపిఐ పార్టీ అభ్యర్థి రెడ్డి సుజాత 350 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గతంలో ఈమె భర్త రెడ్డి శ్రీనివాస్ ఇదే పంచాయతీ నుండి సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారు. గత ఐదు సంవత్సరాల్లో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు వల్ల గ్రామ ప్రజలు మరొకమారు అత్యధిక మెజార్టీతో రెడ్డి సుజాతను గెలిపించారు. గెలిచాక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. మొదటిగా పెనుబల్లి గ్రామం నుండి స్మశాన వాటికకు సుమారు 400 మీటర్ల పొడవున సిసి రోడ్ నిర్మాణం పనులు ప్రారంభించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీ గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే వారికి 2000 రూపాయలు నజరానా ఇస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారంగా గ్రామంలో అరవింద నందిని దంపతులకు ఆడబిడ్డ జన్మించింది అన్న విషయం తెలుసుకున్న సర్పంచ్ సోమవారం వార్డు సభ్యులు సిపిఐ మండల కార్యదర్శి సమక్షంలో 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆడబిడ్డకు సర్పంచ్ అందించే ఆర్థిక సహాయానికి ఆకర్షితులైన సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి సైతం వెయ్యి రూపాయలు అరవింద్ నందిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్డి సుజాత మాట్లాడుతూ గ్రామంలో జన్మించే ప్రతి ఆడ బిడ్డకు 2,000 ఇవ్వడం మాత్రమే కాకుండా బాలికలకు మహిళలకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సంక్షమ పథకాలు అమలయ్యేలా చూస్తానని తెలిపారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశామని రానున్న కొద్ది రోజుల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు మినరల్ వాటర్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ సర్పంచ్ రెడ్డి సుజాత చేపట్టిన ఆడబిడ్డకు ఆర్థిక సాయం అనే కార్యక్రమం ద్వారా పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాణి కార్యదర్శి కార్తీక్, సిపిఐ నాయకులు బండ రామకృష్ణ, వార్డు మెంబర్లు భాస్కర్, కొంటాం వెంకటేశ్వర్లు, కుర్ర వెంకన్న, ముతేష్ భూలక్ష్మ, జబ్బ చిన్నారి, పంచాయతీ సిబ్బంది వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్పేయి శత దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి



**సత్తుపల్లి, మహా:** భారత దేశానికి అత్యంత అద్భుతంగా సేవలందించిన భారతరత్న అటల్ బిహారి వాజ్పేయి శతజయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా జయప్రదం చేయాలని బిజెపి డివిజన్ నాయకులు పాలకొల్లు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని యువతను క్రీడల వైపు మళ్లించాలనే ఉద్దేశంతో అటల్ బిహారీ వాజ్పేయి పేరుతో వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలు జనవరి 7, 8, 9 తేదీలలో సత్తుపల్లి పట్టణంలోని తుమ్మూరి రామారావు వీధిలో ఉన్న గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ క్రీడా పోటీలకు సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్ మండలాల క్రీడాకారులు తమ జట్లతో అత్యధిక సంఖ్యలో పాల్గొనడం క్రీడా స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. ఈ పోటీలకు క్రీడాభిమానులు, ప్రేక్షకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యక్షంగా వీక్షంచి యువతను ప్రోత్సహించాలని కోరారు.

## నవ మహిళా సాధికార కేంద్రంలో చెక్కుల పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పాల్వంచ నవ లిమిటెడ్ సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో తాటి ఆకుల కళాకృతులు విక్రయించడం, యూనిఫామ్స్ కుట్టడం ద్వారా వచ్చిన రూ. 1,21,600 నగదును చెక్కు రూపంలో రమా దేవినేని సోమవారం మహిళలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రమా దేవినేని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని ఆ కుటుంబం ఎప్పుడూ ఆనందమయంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరుణ, దివ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలను సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి



**నేలకొండపల్లి, జనవరి 5 మహా:** గ్రామాలను సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం నూతన సర్పంచ్లు, అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...అధికారులు... సర్పంచ్లు కార్యచరణ ను ముందుకు సాగాలని సూచించారు. జిల్లాలోనే మండలం ఆదర్శంగా ఉండేలా పని చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యలను ప్రజలల్లోకి తీస్కుళ్లాలని సూచించారు. అభివృద్ధిలో పోటీ పడేలా నూతన సర్పంచ్ లు అభివృద్ధి వైపు పరుగులు తీయాలన్నారు. సర్పంచ్లు బాధ్యతలు, విధులను సమర్థవంతంగా నిర్వహించాలనిసూచించారు.పంచాయతీరాజ్ చట్టం కు లోబడి పాలన చేయాలన్ని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, సర్పంచ్లు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**నేలకొండపల్లి, జనవరి 5 మహా:** టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడారు...ప్రభుత్వ విద్య బలోపేతం కు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి వెంగళరావు, ఎస్ఈవో యాలాద్రి,సంఘం జిల్లా ప్రధాన కార్యద్శి టి. వెంగళరావు, మండల అధ్యక్షుడు గోవిందరావు, సరిత, వాణిశ్రీ, రమాదేవి, రవ, గోవిందరెడ్డి. కోటేశ్వరరావు, చీనా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, జనవరి 5 మహా:** అంగన్వాడీ కేంద్రాలను ప్రతీ సద్వినియోగం చేసుకోవాలని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు సూచించారు. మండలం లోని రాయగూడెం అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాసం కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పూర్వ విద్య ను అందించే కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్కుమార్, నంబూరి రామారావు, బైరు లక్ష్మనారాయణ, బోయిన బ్రహ్మం, కోసూరి పానకాలు, కాళంగి వీరబాబు, తీగ హనుమంతు. కొండలు, డేగల వేణు, -ప్రభాకర్, నాగరాజు, లక్క రాముడు. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# వీరు మారరు..!

నెలకొండపల్లి, మహా: రోడ్లు దెబ్బతింటే మ్మాందుకు అనుకుం టున్నారోమో కానీ పుల్ వీల్స్ తో రోడ్లు పై ట్రాక్టర్లు నడిపి రహదారులను ధ్వం సం చేస్తున్నారు. మం డలంలోని మంగాపు రంతండా, నాచేపల్లి, నేలకొండపల్లి తదితర గ్రామాల్లో దుక్కుల సమయం కావటం తో ట్రాక్టర్లు పుల్ వీల్స్ తీయకుండానే రోడ్లపై వెళ్తున్నారు. దీంతో రహ దారులు దెబ్బతింటున్నాయి. అంతే కాక రోడ్లపై ట్రాక్టర్లు వెళ్లే సమయంలో మిగతా వాహనాలకు ఇబ్బందిగా మారు తోంది. ఈ విషయంపై పలుమార్లు డ్రైవ ర్లకు చెప్పినా పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తు న్నాయి. కనీసం సం బంధిత అధికారులు తమకేమీ పట్టనటు ్లగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికై నా అధికారులు చర్యలు చేపట్టాలని పలు వురు కోరుతున్నారు. చర్యలు తీసుకుం టారో లేదో వేచి చూడాల్సిందే.





# మాలలు రాజకీయాల్లోకి రావాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా: మాలలు రాజకీయాల్లోకి వచ్చి రాజకీయాల్లో రాణించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని కొమరం భీం భవన్ లో మాలల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని బీజేపీ ప్రభుత్వం త్వరలోనే ప్రజాస్వామ్యం స్థానంలో మనువాదాన్ని ప్రవేశ పెట్టడానికి ప్రయత్నం చేస్తోందని అదే జరిగితే 93 శాతం ఉన్న ప్రజలు గతంలో మాదిరిగా మళ్లీ బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మతోన్మాద విధానాలను అమలు చేయడానికి ఇచ్చే ప్రాధాన్యత ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఇవ్వడం లేదని దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ప్రతీ ఇంట్లో రాజ్యాంగం ఉండాలని ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని రాజ్యాంగ రక్షణ కోసం గ్రామ స్థాయి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్య వేదిక కన్వీనర్ రిటైర్డ్ ఇంజనీర్ బరగడి దేవదానం, కో-కన్వీనర్ సింగరేణి రిటైర్డ్ జీ.ఎం.శనగ వెంకటేశ్వర్లు, అడ్వకేట్ డి.శోభారాణి, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్, రమణమూర్తి, ఇన్నయ్య, రిటైర్డ్ మండల విద్యాశాఖధికారి ఫ్రాన్సిస్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గుర్రం లక్ష్మయ్య, వి.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉపాధ్యాయురాలు మృతి

## విద్యార్థుల గుండెల్లో చెరగని ముద్ర



కారేపల్లి, మహా: సింగరేణి మండల పరిధిలోని బాజుమల్లయిగూడెం హై స్కూల్లో తెలుగు ఉపాధ్యాయురాలిగా విశేష సేవలందించిన విశ్రాంతి ఉపాధ్యాయురాలు ఏటూరి నాగలక్ష్మ అనారోగ్యంతో మృతి చెందడం విద్యా వర్గాల్లో,పూర్వ విద్యార్థుల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది. 2001 నుంచి 2010 వరకు బాజుమల్లయిగూడెం హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేసిన ఆమె, విద్యార్థుల్లో తెలుగు భాషపై మక్కువను పెంపొందించడమే కాకుండా, జీవన విలువలు, క్రమశిక్షణ, బాధ్యత భావాలను అలవర్చడంలో ఆదర్శంగా నిలిచారు. తరగతి గదిలో ఉపాధ్యాయురాలిగా మాత్రమే కాకుండా, విద్యార్థుల సమస్యలను శ్రద్ధగా విని మార్గనిర్దేశం చేసే తల్లిసమానమైన గురువుగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉండేది. స్నేహశీల స్వభావం, సహనంతో కూడిన బోధనా పద్ధతి వల్ల విద్యార్థుల మనసుల్లో ఆమె చెరగని ముద్ర వేసుకున్నారు. పదవి విరమణ చేసి తొమ్మిదేళ్లు గడిచినా, పూర్వ విద్యార్థులు ఇప్పటికీ ఆమెను ఆప్యాయంగా గుర్తు చేసుకుంటూ ఉంటారు. ఆమె మృతి వార్త తెలియగానే పలువురు పూర్వ విద్యార్థులు, స్థానికులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి కన్నీటి నివాళులు అర్పించారు. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అంకితభావంతో విద్యా సేవలు అందించిన ఏటూరి నాగలక్ష్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని విద్యావర్గాలు, స్థానికులు, పూర్వ విద్యార్థులు ప్రార్థించారు.

# సిపిఐ శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలి

**నెలకొండపల్లి, మహా :** ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5లక్షల మందితో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం లో మండల కౌన్సిల్ సభ్యులు అనంతు పుల్లయ్య అధ్యక్షతన సిపిఐ మండల కౌన్సిల్ మరియు ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ మాట్లాడారు.... సిపిఐ 100 ఏళ్ల చరిత్రలో ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి ప్రజా ఉద్యమాలను నిర్వహించిన ఘనత సిపిఐ ది అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూములను పంచి 3500 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ది అని తెలిపారు. జనవరి 18న జరగబోయే బహిరంగ సభ పార్టీ భవిష్యత్తుకు పునాది లాంటిదని అన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా బహిరంగ సభ జరగబోతుందని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి వందలాదిగా తరలివచ్చే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కౌన్సిల్ సభ్యులు కర్నాటి నళిని రాణి, తమ్మిశెట్టి మమత,బాలిన కృష్ణంరాజు, ఆలేటి ఉమామహేష్, ఎస్.సత్తార్, కాశబోయిన అయోధ్య, పోలంపల్లి నారాయణ,రావెల కృష్ణ, భద్రాద్రి వెంకటేశ్వరరావు, యలగాల వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటేశ్వర్లు, మేకల పుల్లయ్య, కుంచం బిక్షం, చిలువేరు రేణుబాబు, వాసంశెట్టి వెంకటేశ్వర్లు, చేన్నబోయిన మల్లయ్య, బానోతు బాలాజీ, మూడు శీను పాల్గొన్నారు.







# బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

## బ్యాంకుల అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో సోమవారం ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఏటిఎంలలో జరుగుతున్న చోరీలు బ్యాంకులలో జరుగుతున్న దొంగతనాలను ఉద్దేశించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. బ్యాంకుల లోపల వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ_మెరాలను ఏర్పాటు చేసుకుని నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని సూచించారు. బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏటీఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడ సీసీ_మెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని వివరించారు. సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరఫునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా కరపత్రాలను పోస్టర్లను తయారు చేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని పేర్కొన్నారు. సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని ఎస్పి రోహిత్ రాజు సూచించారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి: జాజిరి శ్రీనివాస్

**సత్తుపల్లి, మహా:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సిద్ధారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన ఉపాధి హామీ సవరణ బిల్లుతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. కూలీలకు పని కల్పించే బాధ్యత నుండి కేంద్రం తప్పుకోవడానికి కొత్త బిల్లు తీసుకువచ్చిందని ఆరోపించారు. నిరుద్యోగ భృతి, వేతనాల ఆలస్యం రాష్ట్ర ప్రభుత్వాలదే అనడం కేంద్ర ప్రభుత్వ తీరుకు నిదర్శనం అన్నారు. వంద రోజుల పని దినాలను 120 రోజులకు పెంచుతామని దానికి 90 శాతం నిధులు ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం, 40 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వాలను భరించాలి అనడం కేంద్రం తన బాధ్యతలను తప్పించుకోవడమేనని విమర్శించారు. గత సంవత్సరం చేసిన పనికి వేతనాలు రాక కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటలైజేషన్, ఈఉకేవైసీ అప్డేట్, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు, ఉపాధి జాబ్ కార్డు లింక్ పేరుతో బిజెపి




కాలిక రాష్ట్రాలలో మినహా లక్షలాదిమంది జాబ్ కార్డులను తొలగించిందని దుయ్యబట్టారు. ఉపాధి హామీ చట్టం ఆధారంగా వ్యవసాయ కార్మికులు జీవిస్తున్నారని, దినసరి కూలీల నోట్లో మట్టి కొట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టరక్షణకై వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటీ సభ్యులు ఎలగం రాములు, తోటకూర నారాయణమ్మ, రేసు లక్ష్మ, రేగుల మంగమ్మ, జంగం భారతి, తడికమళ్ళ వెంకమ్మ, గొల్లమూడి శ్రీను, గద్దల సుందరమ్మ, అర్జున్ రావు, శ్రీదేవి, నిర్మల, వెంకటేశ్వరరావు, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కృషి: నాగేశ్వర రావు



**తల్లాడ,మహా:** తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పెరిక.నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ఇటీవల శబరిమల వెళ్ళి అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం సోమవారం ఈరోజు తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ కి రావడం జరిగింది.గ్రామ పంచాయితి సెక్రటరీ మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది ల తో పంచాయితీ కి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వర రావు మాట్లాడుతూ తల్లాడ ప్రజల నాయకుల సలహాలు సూచనల ప్రకారం మేజర్ గ్రామ పంచాయితీ నీ అభివృద్ధి పదంలో ఉండేలా కృషి చేస్తానని,నాతో పాటు పాలకవర్గం కూడా అందరూ కృషి చేయాలని కోరారు. గ్రామం లో ఉన్న సమస్యలను కూడా వాటిని త్వరితగతిన పరిష్కారం అయ్యే విదంగా కృషి చేస్తానని అన్నారు. నాయకులు, వార్డు మెంబర్లు సర్పంచ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు, టిడిపి మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, ఉపసర్పంచ్ కర్నాటి. లక్ష్మ రెడ్డి, వార్డు సభ్యులు వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, కమాల్, తదితరులు పాల్గొన్నారు.



## అసూయతో విషం చిమ్ముతున్నారు

**బూర్గంపహాడ్ మహా:** పినపాక నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఈర్ష్యా ద్వేశంతో రగిలిపోతున్న మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీని మరియు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారిని విమర్శిస్తున్నారని బూర్గంపాడు పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజవర్గంలో పాయం వెంకటేశ్వర్లు గారి ద్వారానే అభివృద్ధి జరిగిందనేది జగమెరిగిన సత్యం అని అదేవిధంగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సాధించడంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి కృషి పినపాక నియోజకవర్గ ప్రజలు మర్చిపోలేరని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు నుండి కాలువల ద్వారా రైతుల పొలాలకు నీరు అందించిన ఘనత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిని అన్నారు. ప్రతి పేదవాడికి సన్నబియ్యం అందించడం, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అభివృద్ధి పథకాలతో ప్రజల మనసును గెలుచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్ స్థానాలను ప్రజలు అందించారని ఇది చూసి ఓర్వలేకనే మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు విమర్శలు చేస్తున్నారని అన్నారు. విద్యావంతుడు రెండు పర్యాయాలు శాసనసభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉండి ఇటువంటి చమకబారు విమర్శలు చేయడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు, సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, బూర్గంపాడు ఉపసర్పంచ్ గుండె వెంకన్న, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ , బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కన్నేపల్లి శివ, నాయకులు భజన ప్రసాద్, దగ్గుపల్లి ప్రభాకర్, తిరుమల రాంబాబు, దేగల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

## 7.4 కేజీల గంజాయి స్వాధీనం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఒరిస్సా నుంచి పాల్వంచకు బైక్‌పై తీసుక వస్తున్న 7.4 కేజీల గంజాయిని సోమవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ పట్టుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ఎస్సై శ్రీహరిరావు వెల్లడించారు. పాల్వంచ పట్టణ శివారు కేశవాపురం పంచాయతీ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ తనిఖీలు నిర్వహించగా గంజాయి ప్యాట్లు దొరికినట్లుగా తెలిపారు. నిందితుల నుంచి 7.4 కేజీల గంజాయితో పాటు బైక్‌ను మూడు సెల్ ఫోన్లను ముగ్గురు వ్యక్తులను పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లుగా పేర్కొన్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ.3.50 లక్షలుగా ఉంటుందని తెలిపారు. ఈ కేసులో గొల్లపల్లి చిరాకుపల్లికి చెందిన సాంబశి వరావు, భూక్య శ్రీహరి, పోతుల చిన్న లను అరెస్టు చేసి స్టేషన్‌లో అప్పగించడం జరిగింద్నారు. ఇదిలా ఉండగా గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రావు, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఏఈఎస్ తిరుపతి అభినందించారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను జిల్లాలో నిర్వహించడం గర్వకారణం



**పినపాక, మహా:** పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో ఈ నెల 7వ తేదీ నుండి ప్రారంభం కానున్న జాతీయ స్థాయి అండర్‌ఉ17 బాలుర కబడ్డీ పోటీలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సోమవారం క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పినపాక జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ ఆవరణలో కబడ్డీ పోటీల నిర్వహణ కోసం చేపడుతున్న ప్రాంగణ అభివృద్ధి పనులు, కబడ్డీ కోర్టుల నిర్మాణం, ప్రేక్షకుల గ్యాలరీలు, క్రీడాకారుల వసతి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో కబడ్డీ వంటి ప్రముఖ క్రీడా పోటీలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు.

## విద్యార్థులకు నిత్యావసరాల పంపిణీ



**పినపాక,మహా :** పినపాక మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సహాయ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని గ్రేస్ సర్వీస్ సొసైటీ సెంటర్‌లో విద్యనభ్యసిస్తున్న 93 మంది పేద విద్యార్థులకు బ్లాంకెట్లు, గిఫ్ట్ ప్యాట్లు, బొమ్మలు, సబ్బులు, పేస్టులు, పౌడర్లు తదితర అవసరమైన వస్తువులను సంస్థ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీయూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. సతీష్ హాజరై విద్యార్థులకు స్వయంగా వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లోని పేద విద్యార్థుల అభ్యున్నతికి ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం సేవలందిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిషప్ మారినేని జాకబ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు మురళీకృష్ణారెడ్డి, రాము, డే కేర్ సెంటర్ సిబ్బంది సాగర్, మేరీతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# సీఎం కప్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతంగా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై క్లస్టర్ ఇన్చార్జిలు ఎంఈఓలు డీఈవో డిపిఓ సంబంధిత శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సీఎం కప్ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ఐదు దశలుగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు ఈ నెల 17 నుండి 22 వరకు, మండల స్థాయి పోటీలు ఈ నెల 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 10 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నాలుగు దశల పోటీల్లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ కోసం జిల్లాను 77 క్లస్టర్లుగా విభజించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పోటీలు సక్రమంగా నిర్వహించేందుకు ఎంఈఓలు, సీఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్పంచులు ఉప సర్పంచులు ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్, ఖో–ఖో, కబడ్డీ క్రీడలతో పాటు ఫుట్‌బాల్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో వివిధ రకాలైన మొత్తం 21 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో సీఎం కప్ క్రీడా పోటీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు తమ వివరాలను అధికారిక వెబ్‌సైట్ satg.telangana.gov.in/cmcup లేదా 'జవీ జబజూ' మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వం సర్టిఫికేట్లు అందజేస్తుందని అన్నారు. పోటీల నిర్వహణకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని ప్రతి గ్రామంలో కనీసం రెండు మైదానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక మైదానాన్ని బాలుర పోటీలకు, మరో మైదానాన్ని బాలికల పోటీలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయికి, మండల స్థాయి నుంచి గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి, అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువకులతో పాటు అన్ని వయసుల క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని క్రీడాప్రియులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పిలుపునిచ్చారు.

# అందుబాటులో రైతులకు సరిపడా యూరియా

- వేసంగి సాగుకు క్లస్టర్ల వారిగా రైతులకు యూరియా పంపిణీ
- సారపాక, బూర్గంపహాడ్, మొరంపల్లి బంజర రైతు వేదికల పరిధిలలో రైతులకు యూరియా అందిస్తాం
- భూమి ఏ ప్రాంతంలో ఉన్న రైతులు ఆ క్లస్టర్‌లో మాత్రమే యూరియా తీసుకోగలరు: ఏడి తాతారావు

**బూర్గంపహాడ్ మహా:** రైతులకు యూరియా అందుబాటులోనే ఉందనీ ఏడి తాతారావు తెలిపారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ కు సంబంధించి యూరియా బస్తాలు మండల వ్యాప్తంగా క్లస్టర్ల వారీగా అందుబాటులో ఉన్నాయని యూరియా కొరత లేదని స్పష్టం చేశారు. రెండు నెలల కాలంలో 3869 బస్తాలు రైతులకు సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రైవేట్ షాపులలో 1028 బస్తాలు రైతులకు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేట్ షాపులలో 2600 బస్తాలు సరఫరా చేసామని అన్నారు. ప్రస్తుత వేసంగి పంటకు 2148 బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని సొసైటీ కార్యాలయం ముందు క్యూ కట్టాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. భూమి ఏ ప్రాంతంలో ఉందో ఆ క్లస్టర్ పరిధిలోనే రైతులు యూరియా తీసుకోవాలని తెలిపారు. మండల వ్యాప్తంగా సారపాక, బూర్గంపహాడ్, మొరంపల్లి బంజర రైతు వేదికల పరిధిలలో రైతులు ఆయా క్లస్టర్ల లోనే యూరియా తీసుకోవాలని సూచించారు. ఇరవెండి, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, మొరంపల్లి బంజర ,బూర్గంపహాడ్ సొసైటీ కార్యాలయాలలో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయి రైతులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, బూర్గంపహాడ్ ఏఈఓ పవన్ ,సొసైటీ సిబ్బంది శ్రీకాంత్ ,మాజీ సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

## హాజరైన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని భాగ్యనగర్ తండా బొట్రాస్ కుంట వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గత 41 రోజుల నుండి దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్ష తీసుకున్న స్వాములు ఎంతో కఠోరంగా భక్తి పూలతో ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు, మండల నాయకులు అజ్మీర వీరన్న, గుగులోత్ సురేష్, స్వాములు భూక్య కిషన్ రాంకిషోర్, గుగులోత్ హారు, బానోత్ రాజేష్ స్వామి, గుగులోత్ సాయి స్వామి, బానోత్ హుట్యా స్వామి, మధు స్వామి, కల్యాణ్ స్వామి, బాణోత్ సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# అధ్యక్ష సత్తుపల్లి సమస్యలు ఇవే!

## అసెంబ్లీలో పలు నియోజకవర్గ సమస్యలు లేవనెత్తిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

సత్తుపల్లి,మహా: సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అసెంబ్లీ సమావేశాల్లో సోమవారం సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన పలు సమస్యలను లేవనెత్తారు. వివరాలు... 1.సత్తుపల్లి లో సింగరేణి కాలుష్యం వలన ప్రభావిత ప్రాంతాల్లో 300 ఎకరాల మామిడి తోట నష్టం వచ్చింది దాని గురించి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని,ఆ 300 ఎకరాలను సింగరేణి టేకప్ చేసుకొని నష్టపరిహారం చెల్లించాలని కోరారు. 2. కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ లో నర్సింగ్ కళాశాలలో సిబ్బందిని పెంచాలని కోరారు. ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ ప్రశ్నలకు అటవీశాఖ మంత్రి కొండా సురేఖ సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రస్తావించిన అంశాలను నోటు చేసుకోవడం



జరిగిందని, సంబంధించిన శాఖ అధికారులకు తెలియజేశామని బదులు ఇవ్వడం జరిగింది.

# ఇరుముడికి హాజరైన సర్పంచ్ హీరాలాల్

**కారేపల్లి, మహా:** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోగల బొడ్రాస్ కుంట ఆంజనేయ స్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 41 రోజులపాటు అయ్యప్ప మాల ధారణ ధరించి నిష్టమైన పూజలతో సోమవారం హరిదాస్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి లు కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరారు, అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యనగర్ తండా సర్పంచ్ హిరాలాల్ దంపతులు స్వామివారి కి కానుకలు సమర్పించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి అయ్యప్ప స్వాము ల ఆశీర్వాదాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ హిరాలాల్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహం మీకు మీ కుటుంబ సభ్యులకు దక్కాలని స్వామివారి శబరి యాత్రను విజయవంతంగా పూర్తి చేసిసంపూర్ణ ఆరోగ్యాలను అలాగే 41



రోజులపాటు మనం చేసినటువంటి దీక్ష సత్ఫలితంగా చెడు అలవాట్లను దూరం గా ఉండి మంచి మార్గంలో నడవాలని తద్వారా అయ్యప్ప స్వామి వారి ఆశీర్వాదం మీపై ఉండి మీరు చేపట్టబోయే కార్యక్రమాలలో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అలాగే అయ్యప్ప మాలధారులు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం తాగి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు

## జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మ

**జూలూరుపాడు, మహా:** మద్యం తాగి డ్రైవింగ్ చేస్తూ, పోలీసులకు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మ డ్రైవర్లను హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక ఎస్సై బి రవి తో కలిసి స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. పాఠశాలల బస్సులకు సంబంధించిన అన్ని రకాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు బస్సును ఎక్కే అప్పుడు, దిగే అప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ప్రతి బస్సుకు ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలనీ, డ్రైవర్ క్లీనర్ ఎట్టి పరిస్థితిలో మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని, స్కూల్ బస్సులకు సంబంధించిన ఫిట్నెస్, ఆర్ సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ పత్రాలు పార్సులో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గజ్జల శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు చలి కోట్లు పంపిణీ

**సత్తుపల్లి, మహా:** స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్లూరు సెక్టార్ పరిధిలోని 14 అంగన్వాడి సెంటర్లలకు చెందిన చిన్నారులకు చలి కోట్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ బాధ్యు లు వరకా. రామారావు తమ చేతులు మీదుగా చిన్న పిల్లలకు చలి కోట్లు పంచారు. ఈ సందర్భంగా ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ చలికి చిన్నపిల్లలు పడుతున్న ఇబ్బందులను గమనించి స్ఫూర్తి ఫౌండేషన్ ముం దుకు వచ్చి చలి దుస్తులు వితరణ చేయడం అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా 140 మంది చిన్నారులకు చలి దుస్తులు అందించటం, స్ఫూర్తి ఫౌండేషన్ గొప్పతనం అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటం సమాజంలో నిరుపేద పిల్లలకు ఎంతగానో ఉపయోగపడు తుందని స్ఫూర్తి ఫౌం



డేషన్ అధినేతను సి.డి.పి.ఓ అభినందించారు. భవిష్యత్తులో మంచి కార్యక్రమాలు చేసి,ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సంధ్యారాణి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఐదు వేలు వితరణ

## సర్పంచ్ కిరణ్ నాయక్ ఆధ్వర్యంలో అందజేత



**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని గంగారం తండాలో అనారోగ్యంతో మృతి చెందిన నునావత్ రంగమ్మ కుటుంబానికి గంగారం తండా సర్పంచ్ నునావత్ కిరణ్ నాయక్, పిఆర్ ఏఈ అశోక్ అండగా నిలిచారు.కుటుంబ అవసరాల కోసం ఐదు వేల రూపాయలను వితరణగా అందజేశారు.ఈ సందర్భం గా సర్పంచ్ కిరణ్ నాయక్ మాట్లాడుతూ కీర్తిశేషులు నునావత్ మోతిలాల్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేపడుతున్న తన కుమారుడు పంచాయ తీరాజ్ ఏఈ అశోక్ కుమార్ ను అభినం దించారు.అదేవిధంగా కష్టాల్లో ఉండే కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిలాల్, మంగ, శ్రీను, మంగీలాల్, దేశి లాల్, తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్‌తో పాయం భేటీ

### పినపాక నియోజకవర్గ అభివృద్ధికి కీలక వినతులు
### అసెంబ్లీలోనూ ప్రజాసమస్యలపై పాయం గళం
### సాగునీరు, పాలనాసౌలభ్యం, విద్య, ఆరోగ్య రంగాల మెరుగుకు సహకరించాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, మణుగూరు, మహా:** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలు వివరించారు. పినపాక నియోజకవర్గంలో ఉన్న కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రికి వివరించి వినతిపత్రం సమర్పించారు. పులుసుబొంత ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని, భూపతిరావుపేట, చింతల బయ్యారం, అన్నారం ప్రాంతాల్లో గోదావరి ఆధారిత ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని, కిన్నెరసాని నది, జిల్లేరు వాగు, మల్లన్న వాగు, 7 మేకల వాగులపై సాగునీటి పథకాలకు నిధులు కేటాయించాలని కోరారు. టేకులపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టును విభజించి, గుండాలఉఆళ్లపల్లి మండలాలతో కొత్త ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని, టేకులపల్లి పీఎస్ సర్కిల్ పరిధిలోని ఆళ్లపల్లి మండలాన్ని గుండాల సర్కిల్‌లో కలపాలని విజ్ఞప్తి చేశారు. ఫారెస్ట్ అనుమతుల లేక నిలిచిపోయిన అభివృద్ధి పనులకు తక్షణ అనుమతులు మంజూరు చేయాలని, భవిష్యత్ అభివృద్ధి పనులకు అనుమతులు సులభతరం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. కరకగూడెం, ఆళ్లపల్లి మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, సారపాక, మొండికుంట, రామానుజవరం ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. పాయం వినతులపై సీఎం సానుకూలంగా స్పందించారు. అటవీ ప్రాంతాల్లో ఏళ్ల తరబడి సాగు చేస్తున్న గిరిజనులు, రైతులకు పోడుపట్టాలు మంజూరు చేసి, వారి జీవనోపాధి భద్రతకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కి వివరించారు.



# ఖమ్మంలో బీఆర్ఎస్ ఖతం

## కాంగ్రెస్ లో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు

### తుమ్మల సారథ్యంలో.. పీసీసీ చీఫ్ సమక్షంలో

### సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన మెచ్చి కాంగ్రెస్‌లో చేరాం: కార్పొరేటర్లు



**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ అధిష్టానానికి మరో భారీ షాక్ తగిలింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఐదుగురు మహిళా కార్పొరేటర్లు రాజీనామా చేశారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు. వీరికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హస్తం కండువాలు కప్పారు. ఖమ్మంలో కాంగ్రెస్ సునామీతో అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులే గెలవగా, ఖమ్మం సిటీలోనూ తుమ్మలకు భారీ ఆధిక్యం లభించింది. ఇపుడు కార్పోరేషన్ ఎన్నికల ముంగిట మిగిలిన కార్పోరేటర్లు కూడా హస్తానికి జై కొడుతున్నారు. 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మ, 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, 32వ డివిజన్ కార్పొరేటర్ దోనవన్ సరస్వతి, 40వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ, 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి లు కాంగ్రెస్ లో చేరారు. ఆధునిక ఖమ్మం రూపశిల్పి తుమ్మల నాగేశ్వరరావు సమర్ధవంతమైన నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఖమ్మం నగరాన్ని ప్రగతి బాటలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని కార్పొరేటర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ వారిని అభినందించారు.



# మహిళ చికిత్సకు రూ. 3 లక్షల ఎల్ఓసి మంజూరు చేపించిన ఎమ్మెల్యే పాయం

## కృతజ్ఞత లు తెలిపిన కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుసయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**పినపాక(కరకగూడెం),మహా:** కరకగూడెం మండలం అనంతారం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూ రు గ్రామానికి చెందిన ఇర్ప గీతా అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. నిరుపేద కుటుంబం, ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతుండడంతో ...ఇర్ప గీతా కుటుంబ దీనగాధను కరకగూడెం మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పాయం ఇర్పా గీత వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు) ఎల్ఓసి మంజూరు చేయించి మానవత్వం చాటుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే పాయం కి కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, గీత కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు.



# గంజాయి పట్టివేత

**బూర్గంపహాడ్ మహా:** స్కూటీపై అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని బూర్గంపహాడ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ మేడాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సీలేరు వైపు నుండి జగ్గయ్యపేట వైపు స్కూటీపై 15 కేజీల సుమారు =ం 7,65,000/- విలువగల గంజాయి తీస్తుళ్తున్న క్రమంలో సారపాక ప్రధాన కూడలిలో అక్రమంగా స్కూటీపై గంజాయి తరలిస్తూ పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో బైక్ అదుపుతప్పి పడిపోగా వెనకాల కూర్చున్న గూటి నాగరాజు అనే వ్యక్తి పారిపోయాడని స్కూటీ నడిపే వ్యక్తి జగ్గయ్యపేట మండలానికి చెందిన కన్నెగంటి ఈశ్వర్ గోపీనాథ్ నీ పట్టుకొని, విచారించగా వారిరువురూ స్కూటీపై సుమారు 15 కేజీల గంజాయి సుమారు 7 లక్షల 65 వేల రూపాయలు గంజాయిని జగ్గయ్యపేటకు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడని ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పారిపోయిన వ్యక్తి ఆచూకీ కోసం గాలిస్తున్నామని అన్నారు.



# యువత క్రీడల పట్ల మక్కువ కలిగి ఉండాలి

## చర్ల చెర్రీ 11 టీం జెర్సీలను ఆవిష్కరించిన సిఐ రాజు వర్మ

**చర్ల మహా:** ఐపీఎల్ తరహాలో నిర్వహిస్తున్న చర్ల ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో సోమవారం జరిగిన మ్యాచ్ లో పోలీస్ 11 పై చెర్రీ 11, జట్టు భారీ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్ణీత 10,ఓవర్లు ముగిసే సమయానికి స్కోర్ 70/9 చేసింది 71,పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన చెర్రీ 11 జట్టు కేవలం 5.3 బాల్స్ లో కొట్టి విజయం సాధింధిచింది. ఈ మ్యాచ్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన చెర్రీ 11 జట్టు ప్లేయర్ గోవింద్ పాండ్యా కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించించి.చెర్రీ 11 టీమ్ జెర్సీలు ఆవిష్కరణ ముందుగా చెర్రీ టీమ్ జెర్సీలను ఆవిష్కరించిన సీఐ రాజు వర్మ. ఈ



సందర్భంగా మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడాల పట్ల మక్కువ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎల్ మేనేజ్మెంట్ ఆలం సతీష్, సంతోష్ రెడ్డి, పూజారి సతీష్, కాకి అనిల్, ఆలం ఈశ్వర్, పంజా రాజు, రామగిరి పాల్గొన్నారు .

# ఆర్య వైశ్య సర్పంచులకు వార్డుమెంబెర్‌లకు జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**ఖమ్మం,మహా :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలిచిన ఆర్య వైశ్య సర్పంచుల కు వార్డ్ మెంబెర్ లకు వర్తక సంఘ ఎన్నికలలో గెలిచిన ఆర్య వైశ్య నాయకులకు జూబ్లీ క్లబ్ లో ఎన్నికయిన ఆర్య వైశ్య నాయకులకు మరియు ఇతర ఆర్గనైసేషన్ లలో నియమితులైన ఆర్య వైశ్య నాయకులకు ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంఘం తరపున ఘనంగా సన్మానం చేసినారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్రావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని మ్రాందుకులే రాజకీయాలు అని ఆలోచనలో ఉన్నారని ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్యవైశ్యులు రాజకీయాల్లోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని అలా వచ్చినప్పుడు మాత్రమే సమాజానికి మనం చేయాల్సిన సాయం చేయగలుగుతామని ప్రతి ఒక్కరు కూడా మన ఆర్యవైశ్య రాజకీయ నాయకులు కొంజేటి రోశయ్య టీజీ వెంకటేష్ ని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో ముందుకు పోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా పాలకవర్గం వనమా కిరణ్ కుమార్ , గోళ్ళ రాధాకృష్ణ మూర్తి , పాల్వాయి వెంకటేశ్వర రావు , పాల్వాయి సీతయ్య , చారగుండ్ల లక్ష్మ , నరసింహమూర్తి , జిల్లా మహిళ అధ్యక్షరాలు దోసపాటి సంధ్యా రాణి , పసుమర్తి గోపాలరావు , గంగిశెట్టి గంగాధర , జగదీష్ కుమార్ , చారుగుండ్ల నగేష్ కుమార్ , నూకల వాసు , వీరవెల్లి రాజేష్ మరియు ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంఘం గౌరవ సలహాదారులు మాజీ అధ్యక్షులు మాజీ జిల్లా కార్యవర్గం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జులు జిల్లాలోని వివిధ విభాగాల కార్యవర్గాలు ఇతర కార్యవర్గం అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

